https://vijayamdaily.com

# విజయం


అక్షర సమరానికి నాంది..

పేజీలు : 9

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం / నవంబర్ 15 / 2022

https://vijayamdaily.com



- దోచుకున్న వాళ్లకు దోచుకున్నంత..?
- గారడీ లెక్కలతో దోపిడీ..?
- గందరగోళంలో రైతులు
- ఉన్నతాధికారులు స్పందించాలి...

## నెల్లిపాక సొసైటీలో ..

# కుంభకోణం..?




**అశ్వాపురం నవంబర్ 14 (విజయం న్యూస్):** అశ్వాపురం మండలం, నెల్లిపాక సొసైటీలో కుంభకోణం జరిగిందన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పాత పాలకవర్గం కొత్త పాలకవర్గాల మధ్య ఉన్న వర్గ పోరు రైతులకు శాపంగా మారుతోందన్న విమర్శలు ఉన్నాయి. ఏదేమైనప్పటికీ రైతులకు అన్యాయం జరుగుతోంది అన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. నెల్లిపాక సొసైటీలో గత పాలకవర్గం కుంభకోణానికి పాల్పడిన ఆరోపణలపై 51 ఎంక్వయిరీ జరిగిన విషయం అందరికీ తెలిసిందే. కానీ అలా జరిగిన విచారణలో కొత్త చైర్మన్ అధికారులతో కొమ్మక్కై వాస్తవాలను అవాస్తవాలుగా.. అవాస్తవాలను వాస్తవాలుగా చూపించే విధంగా వ్యవహరించడంతో పాత పాలకవర్గం కోర్టును ఆశ్రయించి 51 విచారణపై స్టే తెచ్చుకోవడం జరిగింది. ఈ పాత పాలకవర్గం పెట్టిన ఖర్చులపై ఆయిల్ నిర్వహించడానికి వచ్చిన అధికారంలో సైతం మార్పించి తమకు అనుకూలంగా ఉన్న కొత్త అధికారులతో కొత్త పాలకవర్గం అనుకూలంగా నివేదిక ఇచ్చే విధంగా చక్రం తిప్పారు అన్న ఆరోపణలు ఉన్నాయి.. అంతేకాకుండా కొత్త చైర్మన్ పాత పాలకవర్గ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్త పాలకవర్గం ఎన్నికైనప్పటి వుండి ఇప్పటివరకు ఆడిట్ పూర్తిగా జరగలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లెక్కలు అడిగిన రైతులను తప్పుదోవ పట్టించటం.. నిలదీసిన సొసైటీ సభ్యులను బెదిరింపులకు గురి చేయడం.. తప్పుడు కేసులు పెట్టడం వంటి చర్యలతో కొత్త పాలకవర్గం అవకతవకలకు పాల్పడుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. నెల్లిపాక సొసైటీలో జరుగుతున్న అవకతవకలన్నిటికీ కొత్త చైర్మన్ సూత్రధారిగా మారారు అన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుత చైర్మన్ గన్ని బ్యాగుల లెక్కల గురించి కానీ మహాజన సభ ఖర్చుల గురించి కానీ గట్టిగా అడిగిన రైతుల గొంతు నొక్కడం.. నిలదీసిన డైరెక్టరల్ల పై తప్పుడు కేసులు పెట్టడం వంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారనే విమర్శలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. మొదటి మహాజన సభకు ఎంత మంది రైతులు హాజరయ్యారు ఎంతమంది గొడవపడి వెళ్ళిపోయారు అనే విషయాలతో సంబంధం లేకుండా ఆ సభకు సంబంధించి ప్రస్తుత చైర్మన్ 1,22,000 ఖర్చు చూపించడం పలు

- మిగతా 2లో



### నూతన కలెక్టరేట్ భవననిర్మాణ పనులు

# త్వరగా పూర్తి చేయాలి

- పనులు పరిశీలించిన మంత్రి పువ్వాడ, హరితహారం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, కలెక్టర్ గౌతమ్..

**(ఖమ్మం-విజయ న్యూస్):** ప్రజలను నాణ్యమైన, సత్వర సేవలు ఒకే దగ్గర అందించాలని, పరిపాలనా సౌలభ్యం కోసం నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవనం నిర్మాణ పనులను దాదాపుగా పూర్తి కావచ్చుయి. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, హరితహారం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ తో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పరిశీలించారు. కొనసాగుతున్న ఆయా పనులను స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్లాన్ ను వారు పరిశీలించి పలు సూచనలు చేశారు.

- మిగతా 2లో

### మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులకు

# తీవ్ర అస్వస్థత

- చికిత్స పొందుతున్న విద్యార్థులు
- ఉడకని అన్నం, గుడ్డు, నీళ్ల చారుతిని అస్వస్థత
- మధ్యాహ్న భోజనం వికటించి 12 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత



**(భద్రాద్రి కొత్తగూడెం-విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల పరిధిలోని పోకలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనం వికటించి 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

మధ్యాహ్న భోజనంలో, ఉడకని అన్నం, గుడ్డు, నీళ్ల పప్పుచారు, తినడంతో విద్యార్థుల అస్పస్వతకు గురయ్యారు. పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు 147 మంది విద్యార్థులు చదువుతున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా 111 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి, ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఎప్పటిలాగే మధ్యాహ్న భోజనం పెట్టారు. భోజనంలో గుడ్డు, పప్పు చారు పెట్టారు. భోజనం అనంతరం మధ్యాహ్నం 2 గంటల సమయంలో పలువురు విద్యార్థులకు గొంతు నొప్పి, వాంతులు

- మిగతా 2లో



## ఘనంగా బాలల దినోత్సవం

**ఏన్కూరు, నవంబర్ 14(విజయం న్యూస్):** మండలంలోని పాఠశాలల్లో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజునే బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. కస్తూరి బా బాలికల విద్యాలయం, గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, టిఎల్ పేట, కాలనీ నాచారం తదితర పాఠశాల్లో బాలల దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆరాల దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తులు వేషధారణలో విద్యార్థులు అల్లరించారు. ఆకట్టుకున్నారు. కస్తూరి బాలికల విద్యాలయంలో క్లాసికల్ డాన్స్, యోగాసనాలు తదితర వాటిల్లో ప్రతిభ కనబరిచిన బాలికలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ జర్పుల వెంకటేశ్వర్లు, గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ నిజావర్, ప్రిన్సిపల్ సిస్టర్ బ్రిటో, ఆర్.సి.యం చర్చి ఫాదర్ ప్రవీణ్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం

**అశ్వాపురం, నవంబర్ 14, (విజయం న్యూస్):** మండలంలోని మారుమూల గిరిజన గ్రామం ఎలకలగూడెం నుండి మనుబోతులగూడెం వరకు బీటీ రోడ్డు మంజూరు చేసినందుకు మనుబోతుల గూడెం గ్రామస్తులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు సోమవారం పాలాభిషేకం



చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలై గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదు అలాంటి మారుమూల గిరిజన ప్రాంతానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు రోడ్డు మంజూరు చేయించినందుకు గ్రామస్తుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే రేగా కాంతారావు సారు మాకెన్నో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా ఎన్నో ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మనుబోతుల గూడెం సర్పంచ్ స్వరూప, ఏనిక శివాజీ గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని యువకుడు మృతి

**అశ్వాపురం, నవంబర్ 14, (విజయం న్యూస్):** అశ్వాపురం రైల్వే స్టేషన్ సమీపంలోని గొందిగూడెం వద్ద ఆదివారం రాత్రి మణుగూరు నుండి సికింద్రాబాద్ వెళ్లే సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైలు ఢీకొని గొల్లగూడెం గ్రామపంచాయతీ చింతిరియాల అడ్డరోడ్డుకి చెందిన కొణతాల శివ ( 32) మృతి చెందాడు. మృతి చెందటానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. గతంలో అతని భార్య భవాని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. వీరికి ఒక బాబు.కొత్తగూడెం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# నెల్లిపాక సొసైటీలో.. కుంభకోణం..?

(మొదటి పేజీ తరువాయి)

అనుమానాలకు తావిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు మహాజన సభకు ఎంత ఖర్చు పెట్టె అవకాశం ఉంది ఎంత ఖర్చయినట్టుగా చూపిస్తున్నారు అన్న విషయాలపై రైతుల నుండి అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మొదటి మహాజన సభ ఖర్చులకు సంబంధించి పాత పాలకవర్గం పేరు చెప్పి కొత్త పాలకవర్గం తప్పించుకుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెండో మహాజన సభకు 60 మంది హాజరైతే 300 మందితో సంతకాలు చేయించుకొని ఖర్చులు చూపించిన ఘనత కొత్త పాలకవర్గానికి దక్కిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా సంతకాలు పెట్టిన వారిలో చనిపోయిన వారు కూడా కొంతమంది ఉండడం గమనార్హమనే విమర్శలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై కొత్త చైర్మన్ పాలక సభ్యులకు గాని రైతులకు గాని ఎటువంటి లెక్కలు ఇవ్వలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాత పాలకవర్గ కాలంలో జిల్లాలోనే ప్రథమంగా నిలిచిన నెల్లిపాక సొసైటీ ప్రస్తుత పాలకవర్గం పాలనతో పూర్తిగా కుంటుపడుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొత్త పాలకవర్గం వచ్చిన నాటి నుండి దోచుకున్న వాళ్ళకి దోచుకున్నంత అన్న చందంగా పరిస్థితులు ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ రైతులు సొసైటీలో గోల్డ్ పెట్టాలన్న డబ్బులు డిపాజిట్ చేయాలన్న భయాందోళనలకు గురికావాల్సిన దుస్థితి నెలకొంది అన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నెల్లిపాక సొసైటీలో జరుగుతున్న అవకతవకలపై అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని రైతుల ముక్తకంఠంతో కోరుతున్నారు.

## నూతన కలెక్టరేట్ భవననిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

గ్రీనరిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి కేసీఅర్‌చే లాంఛనంగా ప్రారభించుకునేందుకు సిద్ధం చేయాలని మత్రి అధికారులను ఆదేశించారు.

భవన నిర్మాణం, లోపల జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. భవనం మొత్తం తిరిగి విద్యుత్ పనులు, ప్యాన్ల ఏర్పాటు, డ్రైనేజీ, నీటి సరఫరా, పార్కింగ్, టైల్స్ పనులు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను మరింత వేగంగా చేపట్టాలని ఆదేశించారు.



### మధ్యాహ్న భోజనం వికటించి

# విద్యార్థులకు తీవ్ర అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

వచ్చినట్లు ఉండటం, విపరీతమైన దగ్గుతో చాతి నొప్పితో బాధపడ్డామని విద్యార్థులు తెలిపారు. అన్నం, గుడ్డు ఉడకలేదని, నీళ్ల పప్పుచారు పెట్టారని, విద్యార్థులు తెలిపారు. విషయం తెలిసిన ఉపాధ్యాయులు స్థానిక ఏఎన్ఎం కి సమాచారం ఇవ్వడంతో పాఠశాలలో ప్రాథమిక చికిత్స చేశారు. అయినా



తగ్గకపోవడంతో వారిని ఆటోలో చంద్రుగొండ పీహెచ్సీకి తరలించారు. ఆరు నుండి పదవ తరగతి చదువుతున్న బి.నందిని, కర్ణ, సిద్దార్థ, అనురాధ, సింధు, హర్ష, ఊహ జనాని, మహేశ్వరి, జానకి, ఆనంది, కార్తీక్, గౌతములు అస్వస్థకు గురయ్యారు. పీహెచ్ డాక్టర్ ప్రవీణ్ ప్రకాష్ విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించారు. ఉడకని అన్నం, గుడ్డు, నీళ్ల పప్పు చారు తినడం వల్ల వికటించి అస్వస్థకు గురైనట్లు డాక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని, చెందాల్సిన అవసరం లేదని అని తెలిపారు. హెచ్ఎం జెంకిలాల్ ని వివరణ అడగగా 111 మంది విద్యార్థులు భోజనం చేశారని, అందులో కొందరికి ఈ లక్షణాలతో ఇబ్బంది పడ్డారు. మధ్యాహ్న భోజనం వికటించిందని విషయం అడగా సమాధానం దాటేశారు.

**ఆందోళనలో తల్లిదండ్రులు**

పిల్లలు అస్వస్థత గురైన విషయం తెలిసిన కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి పిల్లలను చూసేందుకు భారీగా తరలివచ్చారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులను డాక్టర్ ని అడిగి



తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉందని తెలియజేయడంతో విద్యార్థి తలదండలు ఊపిరి పీల్చుకున్నారు.

**విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే ఆరా**

పోకల గూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మధ్యాహ్నం భోజనం ప్రకటించి అస్వస్థకు గురైరని కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న అశ్వరావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ ప్రకాష్ తో ఫోన్లో మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని అవసరమైతే కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రికి తరలించాలని సూచించారు.

VTV Vijayam TV
జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టీవి తెలుగు న్యూస్ చానల్

# జీవనశైలిలో మార్పులతో మధుమేహ వ్యాధిని నివారించుకోండి

- డాక్టర్ రచ్చా శ్రావణ్ కుమార్
- ఘనంగా ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం

**ఖమ్మం నవంబర్ 14 (విజయం న్యూస్):** మారుతున్న జీవన శైలిలో మదుమేహ వ్యాది భారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకీ గణనీయంగా పెరిగిపోతోందని, అందునా 30 నుండి 40




సంవత్సరాల వయసు గల వారికి ఇది ఆందోళన కలిగించే అంశమని డాక్టర్ రచ్చా శ్రావణ్ కుమార్ వెల్లడించారు. సోమవారం ప్రపంచ మదుమేహ వ్యాది దినోత్సవ సందర్భంగా ఉచిత మధుమేహ మెడికల్ క్యాంప్‌ని షుగర్ వ్యాధి నిపుణులు, ఫిజీషియన్. చారా డయాబెటిస్ హాస్పిటల్ ఖమ్మం, స్థానిక పెవిలియన్ గ్రౌండ్లో వాకర్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ క్యాంప్ లో హాజరైన ప్రజలకు ఉచిత రక్త పరీక్ష, బీపీ, మధుమేహం వంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, పెరుగుతున్న మానసిక ఒత్తిడి కారణంగా సరైన సమయంలో సరైన సమతుల్య ఆహారం తీసుకోక పోవడం వలన మధుమేహ వ్యాధి గ్రస్తులవుతున్నారని పేర్కొన్నారు. మధుమేహం వచ్చాక బాద పడేకంటే రాకుండా చేసుకోవడం మేలన్నారు. అసలు మధుమేహం మన జీవన శైలిలో ఉన్న లోపం వలన వస్తుంది కనుక మన జీవన శైలినీ, ఆహారపు అలవాట్లను మార్చుకుంటే మధుమేహం దరి చేరకుండా నివారించడం సులభమన్నరు. కుటుంబ చరిత్రలో మధుమేహం ఉన్నవారు, ఉభకాయం ఉన్నవారు, వ్యాయామం చేయని వారు త్వరగా దీని భారీన పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మధుమేహం రెండు రకాలని తాత్కాలిక మధుమేహం, దీర్ఘకాలిక మధుమేహమని, తాత్కాలిక మధుమేహం ఉన్నవారు భయభ్రాంతులకు గురి కాకుండా ఒక మంచి మధుమేహ డాక్టర్ ను సంప్రదిస్తే సరిపోతుందని, అది తాత్కాలికమా కాదా అనే అనుమానం కూడా తీరుతుందన్నారు. అనవసరంగా కలత చెంది లేని పోని కొత్త వ్యాధులు కొని తెచ్చు కోవద్దని సూచించారు. దయాబెటిక్ ఉన్నవారు సక్రమంగా మందులు వాడితే ఆరోగ్య వంతుడితో సమానంగా జీవించ వచ్చన్నారు. ప్రస్తుత కాలంలో టెక్నాలజీ బాగా పెరిగి మంచి దయాబెటిక్ ఔషధాలు తక్కువ ధరలో అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాక శ్యామ్, సభ్యులు, మెడికల్ రిప్రజెంటేటివ్స్, లాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.



## పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి

**అశ్వాపురం, నవంబర్ 14, (విజయం న్యూస్):** ప్రభుత్వ విప్ , పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాలు ప్రకారం మండలంలోని ఆనందపురం గ్రామ పంచాయతీ పరిదిలో 151 సర్వే నెంబర్ లో పోడు భూమి సమస్యలు పరిష్కరించాలని జెడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచికట్ల వీరభద్రం అన్నారు. సోమవారం తహసీల్దార్ సురేష్ కుమార్, ఫారెస్ట్ రేంజిర్ దాలియ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వారు స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెల్లి సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. పోడు భూరీముల సర్వేలలోఎవరికి అన్యాయం జరిగిన వెంటనే బిఆర్ఎస్ నాయకులకు తెలియపరచండి అని చెప్పడ జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊస జ్యోతి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు, వెన్న అశోక్ కుమార్, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ నయీమ్, గడకారి రామకృష్ణ, రాము, సెక్రటరీ రామకృష్ణ, బీట్ ఆఫీసర్, సునీల్, మాజీ సర్పంచ్ జిన్నేక నాగులు, ఊస అనిల్, మర్రి రాంబాబు, నరసింహారావు, కంగాల సునిల్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## న్యాయ అవగాహన సదస్సు

- అధ్యక్షత వహించిన ప్రముఖ న్యాయవాది కిషోర్

**బూర్గంపహాడ్, నవంబర్ 14(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారపాకలో సోమవారం బాలాల దినోత్సవం సందర్భంగా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో గల బ్రిలియంట్ స్కూల్లో లీగల్ ఎయిడ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇందుకుగాను ప్రముఖ న్యాయవాది ముత్యాల రామచంద్రయ్య ( కిషోర్)అధ్యక్షత వహించి పిల్లలను ఉద్దేశించి పోక్సో చట్టాల గురించి లీగల్ ఐడ్ అండ్ క్యాంప్ గురించి పిల్లలకు అర్థమయ్యేలాగా వివరించడం జరిగింది. ఎస్సై సంతోష్ కుమార్ ఈ కార్యక్రమానికి విచ్చేసి పిల్లలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది తల్లిదండ్రుల పట్ల గౌరవం మర్యాదలతో వ్యవహరించాలని సమాజంలో జరిగే ఏ తప్పు అయినా పోలీసు వారికి తెలియజేయాలని,మీ ఇంటికి వెళ్ళాక మిమ్మల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలియజేశారు. అదేవిధంగా మహిళా న్యాయవాది దాట్ల సంధ్య పిల్లనుద్దేశించి ఎవరైనా పిల్లలు ఏడిపిస్తే 100కు డయల్ చేయాలని పిల్లలకి సూక్ష్మంగా అర్థమయ్యేలాగా తెలియజేయడం జరిగింది



బ్రిలియంట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వారు పిల్లలు ఉద్దేశించి మాట్లాడడం జరిగింది విద్యార్థులు చిల్డ్రన్స్ డే సందర్భంగా ఫ్యాషన్ డ్రెస్లు వేసుకొని సంబరాలు అంబారాన్ని అంటే విధంగా ఇక్కడ పండగ వాతావరణాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యలమందల జగదీష్ ,పరిటాల సంతోష్ కుమార్, అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

## జాగటి రాములు భౌతికయానికి నివాళులర్పించిన యూనిట్ ఆఫ్ మాల జిల్లా నాయకులు

**తిరుమలాయపాలెం, నవంబర్ 14 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన జాగటి రాములు (70) సోమవారం అనారోగ్యంతో మృతి చెందినాడు ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా యూనిట్ ఆఫ్ మాల సంఘానికి చెందిన జిల్లా నాయకులు పాతర్లపాడు విచ్చేసి జాగట్టి రాములు భౌతికయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆయన అంతిమయాత్రలో పాల్గొని ఈ సందర్భంగా జిల్లా నాయకుడు చిలక బత్తిని కనకయ్య, మాట్లాడుతూ జాగటి రాములు, మాల మహానాడు బలోపేతం కొరకు ఎంతో కృషి చేశారని ఆయన లేని లోటు ఎవరూ పూడ్చలేరని ఆయన సేవలను



కొనియాడుతూ ఆయన్ని కోల్పోవడం దురదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫ్ మాల జిల్లా నాయకులు గుమ్మడి కనకరాజు, చిలక బత్తిని సుందర్రావు, కమటం లక్ష్మయ్య, చిలకబత్తిని సీతారాములు, యలక నరసయ్య, గాదరి బాబు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మండలంలో పలు పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**అశ్వాపురం, నవంబర్ 14, (విజయం న్యూస్):** బాలల దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం అశ్వాపురం మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్, మరియు కొన్ని ప్రైవేట్ స్కూళ్లలో లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ దొడ్డ రమేష్ బాలల దినోత్సవం ప్రముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , పల్లవి, గీత, ఫాతిమా, జ్యోతి, కుసుమ, అనుష, అరుణ, కవిత, ఉష, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్, ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం నేలకొండపల్లి, రఘునాధపాలెం, కొణిజర్ల, మధిర, చింతకాని, బోనకల్, ముదిగొండ, ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

## ముచ్చర్ల- జాస్తిపల్లి పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

**కామేపల్లి నవంబర్ 14(విజయం న్యూస్):** కామేపల్లి మండలం ముచ్చర్ల - జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను పోషించి భోధన చేసి అందర్నీ అబ్బురపర్చారు. ప్రధానోపాధ్యాయులుగా ఉషశ్రీ, డిఇవో గా స్వప్న, ఎంఈఓ గా కీర్తి వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా కీర్తి బిందు, కిరణ్మయి, సంజన, స్వప్న, అలేఖ్య, లోకేష్, సన, అనురాధ, లావణ్య, వర్షిణి, సుష్మిత, శృతి, సుస్మిత ఉషశ్రీ, ఇందుమతి, తేజశ్విని, నజీర్, నిఖిల్, గణేష్, అంజన్ కుమార్, నవీన్ తదితరులు వ్యవహరించారు. ఆయా విషయానికి చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పర్యవేక్షించి విషయాల వారీగా విశ్లేషించి ఉత్తమంగా నిలిచిన విజేతలను బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ జి సి కన్వీనర్ పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చాచా నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14 తేదీన నిర్వహించే బాలల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.



పాఠశాల అభివృద్ధి విద్యార్థులు పాటుపడాలని, నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు కృషి, పట్టుదలతో చదవాలని హెచ్ఎం కోరారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ఇప్పటి నుండే కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కామేశ్వరరావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్, మురళీకృష్ణ, పద్మ, స్వర్ణలత, ఈర్యా, ప్రసాద్, పిడి రవి కుమార్, కబీర్ దాస్, రాజశేఖర్, శర్మ, రంజాన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీని అవమానపరిస్తే ఊరుకునేదే లేదు

- తమ్మినేని వీరభద్రంపై టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జర్పుల శ్రీనివాస్

(కూసుమంచి-విజయం న్యూస్): టీడీపీ ని అవమానపరిస్తే ఊరుకునేదే లేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, టీడీపీ మండల అధ్యక్షుడు జర్పుల శ్రీనివాస్ నాయక్ హెచ్చరించారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమక్షంలో ఆయన మాట్లాడారు పాలేరు నియోజకవర్గం లో డిపాజిట్ కూడా పొందలేని సిపిఎం పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేయడం సరికాదన్నారు. పాలేరు నియోజకవర్గం లో టిడిపి బలంగా ఉందని సిపిఎం పార్టీకి ఇక్కడ స్థానమే లేదని ఆరోపించారు. గతంలో సిపిఎం పార్టీ అభ్యర్థిగా ఉత్తినేని సుదర్శన్ పోటీ చేసిన కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయారని ఆరోపించారు రాష్ట్రంలో సిపిఎం పార్టీ పూర్తిగా బలహీన పడిందని, ఆ పార్టీ నియోజకవర్గంలో పోటీ చేసిన ప్రయోజనం ఉండదని ఆరోపించారు. కనీసం పోటీ ఇవ్వలెని సిపిఎం పార్టీ రెండు స్థానంలో ఉన్న టిడిపి పార్టీపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమ్మర్శలు చేయడం సరైంది కాదన్నారు. కొమరోలు ఖమ్మం రూరల్ మండలం కొత్తగూడెం గ్రామంలో జరిగిన సిపిఎం సమావేశంలో తమ్మినేని వీరభద్రం టిడిపిపై అసంతృప్తి వ్యాఖ్యలు



చేయడం దురదృష్టకరమన్నారు. తమ్మినేని గత ఏడాది ఎలక్షన్లో బిఎల్ఎఫ్ఇ అనే కొత్త సంఘం ఏర్పాటు చేసి ఆ పార్టీ తరపున చాలామంది పోటీ చేయించి తీవ్రంగా నష్టపెట్టించాలని ఈ విషయం సిపిఎం పార్టీ కార్యకర్తలు చెబుతున్నారని ఆరోపించారు. రాజకీయం కోసం సొంత తమ్ముని హత్య చేయించిన తమిళనాడు తమ్మినేని వీరభద్రం టిడిపి పార్టీ నాయకులు విమర్శించారు అలాంటి తమ్మినేని ఇప్పటికైనా సిపిఎం పార్టీ కార్యదర్శి న తెలుసుకొని మలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోవింద్ ఎల్లయ్య, ఉప్పల్ ఉదయ్, గోపి వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

- బయటపడిన లోపాలు
- జిల్లా అధికారుల అసంతృప్తి

ఏన్కూరు, నవంబర్ 14(విజయం న్యూస్): మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజికత్వానికి కార్యక్రమం జరిగింది. 2019 అక్టోబర్ నుంచి 2022 మార్చి వరకు జరిగిన సుమారు 13 కోట్ల రూపాయల ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ జరిగింది. ప్రధానంగా మండల వ్యాప్తంగా భూమి అభివృద్ధి పనులు, చెరువులు, చెక్ డ్యాములు, పంట కాలువలు, పూడికతీత పనులు, పుట్టల దగ్గర కందకాలు త్రవ్వడం, మొక్కలు నాటడం పంట కాలువల నిర్మాణం తదితర పనులు జరిగాయి. అయితే సామాజిక తనిఖీలు పలు అక్రమాలు, లోపాలు వెలుగు చూసాయి. మస్టర్ల నిర్వహణలో తేడాలు, కొలతల్లో తేడాలు, పేర్లు మార్పు, చేసిన పనులకు సకాలంలో చెల్లింపులు జరగకపోవడం, నాటిన మొక్కలు చాలావరకు ఎండిపోవడం మొక్కలు సంరక్షణలో విఫలం చెందటం తదితర లోపాలు బయటపడ్డాయి. పలు పంచాయతీల్లో వెలుగు చూసిన ఈ అక్రమాలకు సంబంధించి ఉపాధి హామీ అధికారులు సిబ్బందిపై రికవరీ ఆదేశాలు జారీ చేశారు. వీరి పని తీరుపై జిల్లా అధికారులు



అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే 25 గ్రామపంచాయతీల్లో జరిగిన ఉపాధి పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ ఇంకా పూర్తి కాలేదు. మరి కొన్ని చోట్ల ఇంకా అవకతవకలు బయటపడే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ అడిషనల్ పిడి శిరీష, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి వినోద్, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి అభిలాష్, ఏపీడి శ్రీదేవి, అంబుడ్స్ మన్ రమేష్, ఎంఈఓ జయరాజు, ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, జడ్పిటిసి బాదావత్ బుజ్జి, ఎండిఓ అశోక్, సోషల్ ఆడిట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నెహ్రూ ఆశయాలను సాధిద్దాం

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- పండిత్ జవహార్లాల్ నెహ్రూ 133వ జయంతి వేడుకలు

(ఖమ్మం-విజయం న్యూస్): భారత ప్రథమ ప్రధాని పండిత్ జవహార్ లాల్ నెహ్రూ 133వ జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యాక్రమానికి



ముఖ్యఅతిదిగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు.

ఈ సందర్భంగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలోను తర్వాత ప్రధానిగా నెహ్రూ భారతదేశానికి ప్రధానిగా పదవి చేపట్టి దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించారని భారతదేశానికి తోలి ప్రధానిగా ఉండి అన్ని ప్రభుత్వరంగాలను ముందుకు నడిపించారని, ప్రపంచ దేశాలకు ధీటుగా ఉండే విదముగా ఒక ప్రణాళిక ప్రకారం ముందుచూపుతో ప్రభుత్వాన్ని పడిపించిన మహానీయుడని వారు అన్నారు.

చిన్న పిల్లలపై ఎంతో మక్కువ కనబరిచేవారు అందుకే నెహ్రూని చాచా నెహ్రూ అని పిలిచేవారు అందుకే వారు చూపిన బాటలో మనమంత ఐక్యతతో నడవాలని వారన్నారు. తదుపరి కాల్వఓడ్డులోని నెహ్రూ విగ్రహానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావిద్ నగర కాంగ్రెస్ నాయకులు నెహ్రుగారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగడ్ల దీపక్ చౌదరి, టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరావు, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సాదజ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా ఐఎన్ సి అధ్యక్షులు కొత్త సీతారాములు, కిలారు అనిల్, యస్డా. యం హుస్సేన్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, నగర కాంగ్రెస్ నాయకులు గజ్జెల్లి వెంకన్న, బాణాల లక్ష్మణ్, ఎర్రబోలు శ్రీను, మద్ది వీరారెడ్డి, నగర మైనార్టీ కాంగ్రెస్ నాయకులు అబ్బాస్ బాయ్ యండి.గౌస్, యస్.కె. మహిమూద్, యస్ కె. జహీర్, టి లక్ష్మినరసింహారావు, వై శ్రీశైలం, పగిడిపల్లి కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, తలారి నాగభూషణం, అమరనేని బాబురావు, లాయర్ సైదేశ్వరావు, గోపి నాయక్, దామ స్వరూప, బాణోత్ వినోద, తేజావత్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్లలో దివ్యాంగుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు

- ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్...

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 14 (విజయం న్యూస్): జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్లో దివ్యాంగుల కొరకు ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సాధారణ ప్రజల మాదిరిగానే ఏవైనా సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే దివ్యాంగులు కూడా అధికారులతో తమ సమస్యలను నేరుగా తెలుపుకునే విధంగా జిల్లాలోని ప్రతీ పోలీస్ స్టేషన్లో వీల్ చైర్ మరియు ర్యాంప్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టామని తెలియజేశారు.ఎస్పీ కార్యాలయానికి సమస్యలతో వచ్చే దివ్యాంగుల కొరకు ఈ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది.ఈ మేరకు అన్ని పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసేందుకు అధికారులందరికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

## వనజీవి రామయ్య పార్కును
# ప్రారంభించిన మంత్రి

- వనజీవి రామయ్య దంపతులను సన్మానించిన మంత్రి, కలెక్టర్

(ఖమ్మం-విజయం న్యూస్): ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లోని 30వ డివిజన్లో ఆధునీకరించి గొళ్ళపాడు ఛానల్ పై నూతనంగా ఏర్పాటు చేసిన వనజీవి రామయ్య పార్కును ప్రారంభించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, హరితహరం OSD ప్రియాంక వర్గీస్ గారు. అనంతరం హరితహారం లో భాగంగా



వారి మొక్కలు నాటారు. వారి వెంట జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జిల్లా కలెక్టర్ గౌతమ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, సుడా చైర్మన్ విజయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, డీపీవో, సిద్ధార్థ విక్రం సింగ్, కార్పొరేటర్ మక్కాల కమల, రుద్రగని శ్రీదేవి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవ సందర్భంగా
## కల్లూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు

కల్లూరు నవంబర్ 14 (విజయం న్యూస్): ప్రపంచ మధుమేహా వ్యాధి దినోత్సవ సంద ర్భాన్ని పురస్కరించుకొని కల్లూరు పట్టణం లోని ప్రధాన సెంటర్ నందు లయన్స్ క్లబ్ కల్లూరు వారి ఆధ్వర్యంలో 200 మందికి ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించగా, వారిలో 10మందికి షుగర్ వ్యాధి నిర్ధా రణకాగా.వా రిని తదు పరి వైద్యం నిమిత్తం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యుల సలహాలు తీసు కోవా ల్సిందిగా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చలువాది నగేష్,కార్యదర్శి దారా సురేష్, కోశాధికారి గంగుల నారాయణరావుయాద వ్,మిట్టపల్లి నరసింహారావు,ఇందోజు రమేష్, కోప్పూరి నరసింహారావు,మిట్టపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.






## కార్తీక వనసమారాధన ఆహ్వానపత్రిక ఆవిష్కరించా మంత్రి పువ్వాడ

(ఖమ్మం-విజయం న్యూస్): టీఎన్ జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల ఆదివారం ఖమ్మం జిల్లాలోని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు,జిల్లా అధికారులు,గెజిటెడ్ అధికారులు,రెవెన్యూ ఉద్యోగులు, పంచాయతీరాజ్ ఉద్యోగులు, డ్రైవర్స్ అసోసియేషన్, నాలుగవతరగతి ఉద్యోగులు భారీ సంఖ్యలో నిర్వహించనున్న కార్తీక వనసమారాధన కార్యక్రమ ఆహ్వానపత్రికను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా పరిషత్ ఛైర్మెన్ లింగాల కమల్ రాజ్ చేతుల మీదుగా మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.కె అఫ్జల్ హసన్, కార్యదర్శి సాగర్, రాష్ట్ర ఆర్గనై సింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారా యణ జిల్లా ఉపాధ్యక్షుడు దారావత్ భాస్కర్,నగర అధ్యక్షులు నాగుల్ మీరా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి,వైరా యూనిట్ కార్యదర్శి స్వప్న, మల్లీశ్వరి ,శ్రీ లక్ష్మి, వై శ్రీనివాసరావు, సుదర్శన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బుద్ధ రామకృష్ణ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హకీమ్,మునిసిపాలిటీ ఫారం అధ్యక్షులు లోకేష్, కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, కార్యదర్శుల పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీలో చేరికలు

(కూసుమంచి -విజయం న్యూస్): బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ)లోకి ఇతర పార్టీలకు చెందిన పలువురు చేరారు.. జక్కేపల్లి,నరిసింహాలగూడెం గ్రామానికి చెందిన షేక్.హాసేన్, చెరుకుపల్లి, భద్రయ్య ఆధ్వర్యంలో 10 కుటుంబాలు బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ అల్లిక. వెంకటేశ్వరరావు సమక్షంలో జాయినింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం



జిల్లాలో రాబోయే ఎన్నికల్లో బహుజన రాజ్యం సిద్ధిస్తుంది అన్నారు.డాక్టర్. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ న్యాయకత్వం లో బిసి.ఎసి, ఎస్టీ,మైనారిటీ లు ఐక్యం అవుతున్నారు.ఆధిపత్య వర్గాలు వివిధ పార్టీల పేరుతో బహుజనుల ఓట్లు చిలుస్తున్నారు అన్నారు.ఈ కుట్రలకు కళ్లెం వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చావాగాని. వెంకట నాగప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.సి.వీరస్వామి, జిల్లా అడవేజర్ మాట్టే.గురుమూర్తి, జిల్లా నాయకులు కొమ్ము.ప్రసాద్ రావు,అసెంబ్లీ ఇన్ చార్జ్ బుర్రా.ఉపేందర్, అధ్యక్షుడు ఎన్నెబోయిన. రమేష్,ఉపాధ్యక్షుడు కష్టాల.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## షైన్ ఇండియా స్కూల్‌లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

- ముఖ్య అతిథిగా ఉన్నత విద్యా వేత్త,రాష్ట్ర విత్తనాబివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు

(ఖమ్మం-విజయం న్యూస్): ఖమ్మం నగరంలోని షైన్ ఇండియా స్కూల్ లో సోమవారం బాలల దినోత్సవంను పురస్కరించుకుని చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండబాల హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయులు పిల్లల అభిరుచులను, ఇష్టా ఇష్టాలను తెలుసుకొని తదనుగుణంగా భోధన జరపాలని, తల్లిదండ్రులు పిల్లలకు ప్రేమ, అనురాగం,ఆప్యాయతలను అందించాలని తద్వారానే పిల్లలు చదువుపట్ల ఆసక్తి చూపుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షైన్ ఇండియా స్కూల్ ఛైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్,కరస్పాండెంట్ తాళ్లూరి ఉషారాణి,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తాళ్లూరి వేణుగారు, రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ బిక్కసాని దామోదర్ రావు,51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# మున్నేరుపై కొత్త బ్రిడ్జిని నిర్మించండి

- మంత్రికి వినతి చేసిన సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్.

(ఖమ్మం-విజయం న్యూస్): మున్నేరుపై కొత్త బ్రిడ్జినీ నిర్మించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ అన్నారు. ఈరోజు 30 డివిజన్లో పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య పార్క్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారికి సిపిఎం త్రీ టౌన్ పార్టీ ప్రతినిధి బృందం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ మున్నేరు బ్రిడ్జి నిర్మించి సుమారు 130 సంవత్సరాలు గడుస్తుంది బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది ఎప్పుడు కూలి పోతుందో తెలియదు. కావున కొత్త బ్రిడ్జిని పంపింగ్వెల్ రోడ్డు వాటర్ ట్యాంకు నుండి అవతలకి బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఆయన కోరారు. బ్రిడ్జి తొందరగా నిర్మాణం చేపట్టకపోతే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. అందుకని బ్రిడ్జి మీద భారీ వాహనాల పోకుండా ఇరువైపులా రైలు పట్టాలు స్తంభాలు అడ్డంగా పెట్టాలని అలాగే మున్నేరు కిరువైపులా కరకట్ట నిర్మించాలని కరకట్ట నిర్మాణం లేకపోవడం వలన వర్షాలు వచ్చినప్పుడు 47 వ డివిజన్ 35వ డివిజన్ 34వ డివిజన్ 30 డివిజన్ , 29వ డివిజన్ ల ప్రజలు ఇండ్లలోకి నీరు చేరి చాలా అవస్థలు పడుతున్నారు కావున వెంటనే మున్నేరు కి ఇరువైపులా కరకట్ట నిర్మించాలని ఆయన అన్నారు. అలాగే సుందరయ్య పార్క్ వద్ద ఇరువైపులా ప్రహరీ గోడ నిర్మించాలని అలాగే సుందరయ్య పార్క్ నుండి పంపింగ్ రోడ్డు మోరి దాకా ఒకటే వాక్ వే చేయాలని సుందరయ్య నగర్ లో ఖాళీ స్థలంలో గ్రంథాలయం నిర్మించాలని గ్రంథాలయ నిర్మించడం వలన 28 ,29 ,30 ,31 ,33 ,34 ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందని చదువుకునే విద్యార్థులకు గ్రంథాలయం చాలా ఉపయోగపడుతుందని అందువల్ల గ్రంథాలయం కమ్యూనిటీ హాల్ లో నిర్మించాలని ఆయన కోరారు. 17 ,27 ,డివిజన్లో కాల్వకట్ట మీద ఉన్నఇండ్లకు పట్టాలు ఇవ్వడం జరిగింది . ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని,



మంత్రిగారు పై విషయాలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య,సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనపల్లి శ్రీనివాసరావు, ఎస్కె సైదులు, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు ,ఎస్ కే ఇమామ్, ఎస్ కే బాబు, వేల్పుల నాగేశ్వరరావు, సోమనబోయిన వెంకటేశ్వర్లు, రంగు హనుమంత చారి, ఎస్కె కాసిం, ఎస్కె మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ ఎక్కడ..?

**విలేకర్ల సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరాల**

(ఖమ్మం-విజయం న్యూస్): స్థానిక ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ రక్షణ సమితి పార్టీ ప్రెస్ మీట్ జరిగినది .తెలంగాణ రక్షణ సమితి పార్టీ ప్రెస్ మీట్ కు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ హాజరై ప్రసంగించారు. మన నీళ్లు మన నిధులు నియామకాల తో ఏర్పడిన తెలంగాణ మనకు కావాలి. బీసీ ఎస్సీ ఎస్టీ సబ్బండ వర్గాల ప్రజలకు మేలు జరగాలి. 25 సంవత్సరాల సుదీర్ఘకాలం అధికారంలోకి వచ్చిన రాకపోయినా తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతాం. నూతన విద్యా విధానాన్ని ఏర్పాటు చేస్తాం, నూతన ఆరోగ్య రక్ష విధానాన్ని ప్రవేశపెడతాం. అన్ని కులవృత్తులకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాం. ఇంటికొక ఉద్యోగం ఇస్తాం. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. తెలంగాణ విద్యాసంస్థలను కాపాడుతాం. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రవర్ణ పేదలకు సంక్షేమ ఫలాలను ఇంటికే అందజేస్తాం. ఎస్సీ బందు, ఎస్టీ బందు ,బీసీ బందు, మైనారిటీ సంక్షేమ నిధి, అగ్రవర్ణ పేదల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తాం. తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారులను కాపాడుకుంటాం. 1300 మంది అమరులైన కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున అందజేస్తాం. వారికి పార్టీ టికెట్లు కేటాయిస్తాం. సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ రక్షణ సమితి ప్రధాన ధ్యేయం అని నరాల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక సభ్యులు బుర్ర సోమేశ్వర్ గౌడ్, ఆలస్యం విరన్, ఇటుకుల మాధవి, పూజల లక్ష్మి, దుర్గ, కుసుమ, నాగమణి, పూణెం సీతక్క, బుచ్చలాతేజ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఎంపీ నామ ఆరా

- విద్యార్థుల అస్వస్థత పట్ల
- డీఎంహెచ్ఓ కు ఎంపీ నామ ఫోన్
- మెరుగైన వైద్యానికి నామ ఆదేశం

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 14(విజయం న్యూస్): చంద్రుగొండ మండలం పోకలగూడెం హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం తిని అస్వస్థకు గురైన విద్యార్థులకు సత్వరమే మెరుగైన వైద్యాన్ని అందేలా చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారి దయానంద్ స్వామిని ఆదేశించారు .సోమవారం హైస్కూల్ లో విద్యార్థులు భోజనం తినగా వారిలో 18 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. భోజనం తిన్న కొద్ది సేపటికి విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో వారిని చంద్రుగొండ ప్రభుత్వ



ఆస్పత్రికి తరలించి, చికిత్స చేస్తున్నారు. ఈ విషయం తెలియగానే ఎంపీ నామ వెంటనే డీఎంహెచ్ ఓ దయానంద్ స్వామి కి ఫోన్ చేసి మాట్లాడారు.విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అవసమైతే వెంటనే కొత్తగూడెం తరలించాలని ఆదేశించారు. అప్రమత్తంగా ఉంటూ విద్యార్థులకు అవసరమైన మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు.ఎంపీ నామ ఆదేశాలతో పార్టీ మండల అధ్యక్షులు దారా బాబు, ఉపాధ్యక్షులు సూర వెంకటేశ్వర్లు, గుంపెన సొసైటీ అధ్యక్షులు నల్లమోతు వెంకట నారాయణ, నాయకులు మేడా మోహనరావు తదితరులు హైస్కూల్ కు వెళ్లి విద్యార్థుల పరిస్థితిని తెలుసుకొని వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించి, దగ్గర ఉండి, వైద్య సేవలు పర్యవేక్షిస్తున్నారు. వారిని నామ అభినందించారు.నిత్యం అప్రమత్తంగా ఉండాలని నామ అధికారులను కోరారు.



## పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన మంత్రి

**ఖమ్మం, నవంబర్ 14:** ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండాలో నూతనంగా తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య వారిచే నిర్వహించబడనున్న పెట్రోల్ బంక్ ను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాపార విస్తరణలో భాగంగా నిర్వహించనున్న పెట్రోల్ పంప్ కు సహకరిస్తామన్నారు. రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య రైతులకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని, మొక్కజొన్న, పెసర్లు గిట్టుబాటు ధరకు సేకరించారని అన్నారు. మంచి నిర్ణయాలతో మార్క్ ఫెడ్ మరింత ముందుకు వెళ్లాలని మంత్రి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, మార్క్ ఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మీ ప్రసన్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రీవేన్స్ కార్యక్రమం

**ఖమ్మంప్రతినిది, నవంబర్ 15(విజయంన్యూస్):** బాధితుల ఫిర్యాదు అనంతరం పోలీసు అధికారుల తీసుకుంటున్న చర్యలు, కేసు విచారణలో వాస్తవాలను, ఫిర్యాదుదారులకు వివరించాలని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ డాక్టర్ శభరిష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవేన్స్ కార్యక్రమం సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ మాట్లాడుతూ...ఫిర్యాదులపై బాధితులు అనుమానాలను నివృత్తి చేస్తూ పారదర్శకతను పెంపొందించాలని సూచించారు. వాస్తవ పరిస్థితులకు పరిశీలి ంచి... త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా



పరిశీలించిన ఆయన సమస్య గల కారణాలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదులో అధికంగా భూ వివాదాలు, కుటుంబ , వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలపై వచ్చిన ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకొవా లని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.

## సెయింట్ మైకేల్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కల్లూరు నవంబర్ 14 (విజయం న్యూస్):** పట్టణంలో సెయింట్ మైకేల్ స్కూల్లో సోమ వారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బాలల దినోత్సవం సందర్భంగా క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యా ర్థిని,విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి పౌరులని బాల్యం నుండే మంచి నడవడిక నేర్చుకుని ఉన్నత మైన భావాలతో దేశం సమాజం పట్ల,తోటి వారితో సరైన అవగాహన కలిగి, ఉన్నతంగా జీవించాలని, ఇప్పటి నుండే ఒక గోల్ అనుకొని దానికి అనుగుణంగా విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నతంగా జీవించాలని విద్యార్థులకు సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులు



ప్రత్యేక వేషధారణలతో ఆటపాటలతో అల రించారు.భారత మాజీ ప్రధాని నెహ్రు గొప్పత నాన్ని స్వతంత్ర ఉద్యమంలో పోరాడిన విధా నాన్ని పిల్లలకు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేశ్వరి,వైస్ ప్రిన్సిపాల్ రవి కాంత్,లోటస్ హాస్పిటల్ డాక్టర్ ఎండి ఇస్సా క్,ఉపాధ్యాయులు పుల్లారావు,నాజీ,సతీష్, అరుణ,శ్వేత,నసీమా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**(ఖమ్మం-విజయం న్యూస్):** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఖమ్మం నగరంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖానాపురంలో రావెళ్ల రవీంద్ర తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మూడవ డివిజన్ బల్లెపల్లిలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన యాదాల చంద్రంను పరామర్శించారు. బ్రెయిన్ క్యాన్సర్ తో భాదపడుతున్న మద్దినేని రవిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఇటీవల మృతి చెందిన వేముల కోటయ్య కుటుంబాన్ని పరామర్శించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్ భాయ్, భీమనాథుల ఆశోక్ రెడ్డి, చింతమళ్ల గురుమూర్తి, తోట ప్రసాద్, మియాభాయ్, పీఎస్ఆర్ యూత్ నాయకులు కానంగుల రాధాకృష్ణ, చంద్రునాయక్, బోడ శ్రావణ్ కుమార్, తంబి, మొగిలిచర్ల సైదులు, ఎయిర్ టెల్ నర్సింహారావు, పండిట్, ఆది, శేఖర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

**తల్లాడలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం తల్లాడ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా కలకొడిమలో అయ్యప్పస్వాముల ఇరుముడి, మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా నాయకులు మట్టా దయానంద్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సర్పంచ్ ఆదూరి దాసురావు , ఉప సర్పంచ్ వడ్డె రవి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, కేశవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బాణోతు నర్సింహారావు, కొమ్మినేని శ్రీనివాసరావు, బాలజీ నాయక్, జంపాల కృష్ణ, అన్నె వెంకటేశ్వరరెడ్డి, దిరిశాల రాకేష్, అచ్చంటి భరత్, గోళ్ల రవి తదితరులు ఉ న్నారు.

**కల్లూరులో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం కల్లూరు మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముచ్చవరంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓబులరావు బంజరలో ఇటీవల మృతిచెందిన యరమల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా నాయకులు మట్టా దయానంద్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, యాసా వెంకటేశ్వరరావు, లక్కిరెడ్డి ఏసురెడ్డి, ఏనుగు సత్యంబాబు, లోకేష్ తదితరులు ఉన్నారు.

**వేంసూరులో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం వేంసూరు మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇటీవల కందుకూరులో చనిపోయిన గొర్ల బుల్లిబాబు (సత్యనారాయణ రెడ్డి) దశదిన కర్మకు





హాజరయ్యారు. బుల్లిబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో పొంగులేటి ప్రసంగించారు. అదేవిధంగా మర్లపాడు, కల్లూరిగూడెం, అడసర్లపాడు తదితర గ్రామాలలో పొంగులేటి పర్యటించారు. అడసర్లపాడులో జరిగిన చేపల సొసైటీ వారి సన్మాన కార్యక్రమంలో, చర్చి వద్ద ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పొంగులేటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస జిల్లా నాయకులు మట్టా దయానంద్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అట్లూరి సత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# టెన్త్,ఇంటర్ పరీక్ష ఫీజు పేరుతో నిలువు దోపిడీ..!

- **ఇష్టారాజ్యంగా దోచుకుంటున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి..!**
- **బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.!**

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 14 (విజయం న్యూస్):** కొత్తగూడెం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు....ఈసందర్భంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మాట్లాడుతూ ప్రైవేటు స్కూళు ,కాలేజీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రతీ ఏడాది అకాడమిక్ ఫీజులను ఎడాపెడా పెంచుతున్నారని,అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థుల తల్లితండ్రులు నిలువు దోపిడీకి గురవుతున్నారని మండిపడ్డారు .. పది,ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు విషయంలో ఇదే పద్దతి అవలంభిస్తున్నారని వివరించారు.. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులకు మించి అదనంగా వసూలు చేస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.వాస్తవానికి పదో తరగతి పరీక్ష ఫీజును రూ.125గా ప్రభుత్వం నిర్ణయించిందని కానీ కొన్ని ప్రైవేటు పాఠశాలలు రూ.1000,మరికొన్ని రూ.1500,2000 తీసుకురావాలని ఒత్తిడికి గురి చేస్తున్నారని, అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజ్ ప్రభుత్వం రూ.100 నిర్ణయించగా రూ.1500 పైన వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రైవేటు విద్యాసంస్థల వారు ఇచ్చే ముడుపులకు కక్కుర్తి పడిన అధికారులు వాటిపై పర్యవేక్షణ చేయడం లేదని విమర్శించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేటు విద్యాసంస్థల ఫీజ్ దోపిడీని అరికట్టాలని లేనియెడల ప్రైవేటు




విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఏకం చేసి పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్,నాగుల రవికుమార్,చెనిగరపు నిరంజన్,బాపనపల్లి కళ్యాణ్,కమలి,కౌసల్య తదితరులు పాల్గొన్నారు.



# పిడిఎఫ్ రేషన్ బియ్యం పట్టివేత

**అశ్వాపురం నవంబర్ 14, (విజయం న్యూస్):** అశ్వాపురం మండలంలోని రామ చంద్రపురం గ్రామపంచాయతీ గరివోడ్డు గ్రామానికి చెందిన తెల్లం నరసింహారావు ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 10 క్వింటాల రేషన్ బియ్యం నీ దాడి చేసి పట్టుకున్న సివిల్ సప్లై డిటి సుంకర శ్రీనివాస్.. అక్రమంగా నిల్వ ఉంచిన తెల్లం నాగేశ్వరరావు పై 6 ఏ కేసు నమోదు చేసి పిడిఎఫ్ బియ్యాన్ని రేషన్ షాప్ కు తరలించారు.

# ఆసరా పెన్షన్లను జమ చేయాలి

- సామాజిక న్యాయ వేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోడెబోయిన రవి

**బూర్గంపహాడ్,నవంబర్14(విజయం న్యూస్):** సారపాక కోయగూడెంలో వికాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు అక్టోబర్ నెలలో ఆసరా పెన్షన్లు నవంబర్ 15 తేదీ వచ్చిన వారి బ్యాంకు ఖాతాలో జమ కాలేదని సామాజిక న్యాయ వేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోడె బోయిన రవి పటేల్



అన్నారు.ఆయన మాట్లాడుతూ వికాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు వారి పింఛన్ల మీదనే ఆధారపడి జీవిస్తున్నారని,వారికి ప్రతి నెల 1 వ తారీకున బ్యాంకు ఖాతాలో జమ కావాలని మండల అధికారులను కోరారు. అక్టోబర్ నవంబర్ రెండు నెలల పెన్షన్లు తక్షణమే వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలని, చేయకపోతే మండల కేంద్రంలో ఆసరా పెన్షన్ దారులతో కలిసి ధర్నా చేస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్‌ని, రాష్ట్ర రేగా కాంతారావును మర్యాదపూర్వకంగా కలిసిన బూర్గంపాడు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**బూర్గంపహాడ్, నవంబర్ 14(విజయం న్యూస్):** హైదరాబాద్ ప్రగతిభవన్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు,పినపాక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



రేగా కాంతారావు ను సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసిన బూర్గంపాడు మండల సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్,ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రసమయి బాలకిషన్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి

**"కళాకారుడు కొండ్రు హుస్సేన్"**

**తిరుమలాయపాలెం, నవంబర్ 14 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం న్యూస్సోమవారం, మానకొండూరు శాసనసభ్యులు,తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్, పై జరిగిన దాడిని తిరుమలాయపాలెం మండలం కళాకారుడు హుస్సేన్ సోమవారం ఖండించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో హుస్సేన్, మాట్లాడుతూ రసమయి బాలకిషన్, రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది స్వార్థ రాజకీయాలు చేస్తూ గుండాలను పురమాయించి ఈ దాడి చేశారన్నారు ఈ దాడిని ఒక రాజకీయ దాడిగానే పరిగణిస్తున్నామని, ఇలాంటి దాడులకు భయపడే వ్యక్తి రసమయి బాలకిషన్, కాధని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచి,ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడి తన ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచారని కొనియాడారు తన నియోజక వర్గంలోని ప్రజలతో మమేకమై బిడ్డలాగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే వ్యక్తిపై దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు రాజకీయంగా ఎదుర్కోలేక దాడులు చేయించడం అవివేకమని మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృత్తమైతే తెలంగాణలోని యావత్ కళాకారు లందరూ ఏకమై రసమయికి అండగా నిలబడతామని పేర్కొన్నారు ఇలాంటి దాడులు పూర్తిగా సంఘవిద్రోహ చర్యగానే భావిస్తున్నామని,దాడి చేసిన వారిని త్వరితగతిన గుర్తించి చట్టపరమైన



చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కొమ్ము రమేష్,పిడియాల రామ్-లక్ష్మణ్,గోవింద గురవయ్య,మధు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన "కందాల విజయమ్మ"

**తిరుమలాయపాలెం, నవంబర్ 14 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండలంలోని పలు గ్రామాలలో సోమవారం వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన యాబై కుటుంబాలను పరామర్శించి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించిన కందాళ విజయమ్మ,



తిరుమలాయపాలేం మండలం తిమ్మక్కపేట, నవీళ్ళ ఉపేందర్,రాగం సాయి కుమార్,చుంచు వెంకయ్య ఎర్రగడ్డ గుదిమళ్ళ భాస్కరయ్య కొక్కిరేణి గద్దల లక్ష్మీ,గుంతేటి ముత్యాలమ్మ తిరుమలాయపాలెం నెల్లూరి యశోద, యెడేలీ కొండయ్య,మద్దినేని అశోక్,భూక్యా పలుసు, ఐతన బోయిన లాలు, వీరన్న, పిండిప్రోల్ పప్పుల భద్రయ్య,జాల రాము, పసలాది లాలమ్మ తేటేలపాడు పంతంగి వెంకటమ్మ,వంగూరి అప్పయ్య,నారపాటి భిక్షం, రెడీమళ్ళ వెంకటేశ్వర్లు, కేశ్వపురం కన్నెబోయిన మల్లయ్య, రాకాసి తండా బోడ మంచ్యా, జల్లేపల్లి కొప్పెర వెంకయ్య,బొల్ల భవాని, కూతురు హైదర్ సాయిపేట బాణోత్ ప్రభాకర్, భూక్యా నామ,కౌసల్య పాతర్లపాడు కొటేరు భారతమ్మ,కత్తుల పారిశుద్ధమ్మ,దేరంగుల శాంతమ్మ,జాడల చుక్కమ్మ,గామిని అవిలమ్మ,జాగంటి రాములు ధమ్మాయిగూడెం బత్తుల రాంనర్సు,తమెట్టి హన్మంత్,వీరాడు కరుణమ్మ,ఇలాపొంగు సురేష్ మెడిదేపల్లి బిన్ని మరియమ్మ,బండ్ల దర్గమ్మ బీరోలు కాదరి చిలకమ్మ,మండవ కలమ్మ,కన్నేటి సీతారాములు బచ్చోడు పుట్టబంతి ఐలమ్మ, బచ్చోడు తండా ధారావత్ హాజరి,గుగులోత్ వీరన్న, జూపేడ దోనపల్లి బుచ్చాలు,జంపాల వీరభద్రం, బొమ్మనపల్లి లక్ష్మయ్య,నూకల క్రిష్ణ రెడ్డి, పైనంపల్లి షేక్ నబీ సాహేబ్, సోలిపురం యాలమర్తి నాగమ్మ, కుటుంబాలను పరామర్శించి,ఓదార్చి,మనో ధైర్యాన్ని కల్పించిన పాలేరు శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ యాభై కుటుంబాల సభ్యులకు పది వెయిల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, మండల పరిషత్ అధ్యక్షులు బోడ మంగీలాలు, మేడిద పల్లి సర్పంచ్ బండ్ల విజయ సురేష్, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పరికిపల్లి చంద్రశేఖర్, యాదవ సంఘం నాయకులు దొడ్డ గురవయ్య, జాల నాగేశ్వరావు, జాల కిరణ్, మట్టా కృష్ణారావు సోలిపురం సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్, దమ్మాయి గూడెం సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరావు, కొక్కిరేణి సర్పంచ్ గంట నిర్మల కృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్లేడు ఉన్నత పాఠశాలలో

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**తిరుమలాయపాలెం, నవంబర్ 14 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో సోమవారం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చామకూరి పార్థసారథి,



ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య, గ్రామ సర్పంచ్ పోలే పొంగు సంజీవయ్య, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొని ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు పాఠాలు బోధించిన వారిలో ఉత్తమ బాలల ఉపాధ్యాయులుగా గండమల్ల సుమాంజలి, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉత్తమ మొదటి బహుమతికి ఎంపికైనది అదేవిధంగా తెలుగు బోధించినందుకు మొదటి ద్వితీయ బహుమతులు జి. సుస్మిత, ఏ.అఖిల్, విజయ్, నవ్య, అందుకున్నారు హిందీలో మొదటి ద్వితీయ బహుమతులు డి సన్ని, అఖిల్, ఇంగ్లీషులో ఒకటి రెండు బహుమతులు బి.ఒలివ, జి. సుమాంజలి, ఆర్. కావ్య, గణితంలో ఒకటి రెండు బహుమతులు బి.ఒలివ భౌతిక శాస్త్రంలో ఒకటి రెండు బహుమతులు ఎస్.సంతోష్, టి. వరుణ్,జీవశాస్త్రంలో ఒకటి రెండవ బహుమతులు సిహెచ్. యామిని, బి.సందీప్, సాంఘిక శాస్త్రం నుండి బి.సందీప్, జి.రామ్ తేజ, ఒకటి రెండు బహుమతులు అందుకొన్నారు ప్రణవి,అటెండర్ గా ఈ ఉమ స్పెషల్ రైస్ ఆరవ తరగతి విద్యార్థి 8వ తరగతికి జీకే బోధించినందుకు విజ్ఞ జోషిక్, ప్రత్యేక బహుమతి అందజేయమైనది ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలలో చాలా సంతోషంగా బాలల దినోత్సవం నాడు గడిపినందుకు ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులకు, కృతజ్ఞతలు తెలియజేశారు.



# అయ్యప్పల బిక్షకు బియ్యం వితరణ

● కఠిన దీక్షతో మంచి క్రమశిక్షణ : ఎంపీపీ మాలోత్ శకుంతల

**కారేపల్లి నవంబర్14 (విజయం న్యూస్):** కారేపల్లి మండలం వెంకిట్యాతండాలో అయ్యప్ప దీక్ష పరుల బిక్షకు టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న 50 కేజీల బియ్యంను వితరణ చేశారు. వీటిని సోమవారం ఎంపీపీ మాలోత్ శకుంతల చేతుల మీదిగా అయ్యప్ప స్వాములకు అందజేశారు. వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్, ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్ సూచనలతో అజ్మీర వీరన్న బియ్యంను అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాలోత్ శకుంతల మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష పరులు మండలం(41) రోజులు కఠిన దీక్ష లో అవలంభించి క్రమశిక్షణను నిత్యం జీవితంలో అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సోసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, ఎంపీటీసీ భూక్యా సోనీజామ్లా, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోషయ్య, దేగల ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరక్టర్ వాంకుడోత్ నరేష్, టీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి రఘు, పిల్లి వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, బానోత్ బాస్కర్, చీకుర్తి రవీందర్, రాంకిషోర్, ప్రసాద్, గురుస్వాములు బానోత్ బాలు, శివ, కుమార్, గాంగ్య తదితరులు పాల్గొన్నారు.

# 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 14 (విజయం న్యూస్):** కొత్తగూడెం IMA హాల్‌లో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ వనమా వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా



మాట్లాడుతూ గ్రంథాలయం వల్ల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని, పుస్తకాల చదవడం వల్ల మేధాశక్తి పెరుగుతుందని, నిరుద్యోగులకు గ్రంథాలయం వల్ల ఎంతగానో ఉపయోగం ఉంటుంది అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ మోరే భాస్కర్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్ మరియు స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రంథాలయ ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముసలిమడుగులో దొంగల హల్చల్

● దొంగలను పట్టుకొని దేహశుద్ధి చేసిన గ్రామస్తులు

**బూర్గంపహాడ్, నవంబర్ 14(విజయం న్యూస్):** దొంగతనానికి ప్రయత్నించిన దొంగలను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులుకు అప్పగించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. మండల పరిధిలోని ముసలమడుగు గ్రామంలోని చుక్కపల్లి శీను ఇంట్లో సోమవారం తెల్లవారుజామున ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇద్దరు దొంగలు చొరబడి దొంగతనానికి ప్రయత్నించగా ఇంటి యజమానితో పాటు గ్రామస్తులు చాకచక్యంగా దొంగలను పట్టుకుని దేహ శుద్ధి చేసి అనంతరం బూర్గం పహాడ్ పోలీసులు అప్పగించారు ఈ సంఘటనపై పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా జాతీయ సహకార వారోత్సవ వేడుకలు

● రైతు సేవలో కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు

**కారేపల్లి నవంబర్14 (విజయం న్యూస్):** జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా సోమవారం కారేపల్లి విశాల సహకార పరపతి సంఘంలో సహకార జెండాను చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఎగర వేసి సహకార గీతాన్ని ఆలపించారు. సహకార సంఘం అభివృద్ధికి పాటుపడతామంటూ పాలక సభ్యులు, రైతులు ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కారేపల్లి సోసైటీ రైతు సేవకు అంకితమై పని చేస్తుందన్నారు. రైతుకు రుణాల పంపిణియే కాకుండా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కారేపల్లి క్రాస్‌రోడ్, సీతారాంపురంలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈనెల చివరి వారంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం ఏ గ్రేడ్(సన్నరకం) రూ. 2060, బి గ్రేడ్(దొడ్డురకం) రూ. 2040 లకు కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలు ఏఈవో లతో ధృవీకరించుకొని ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకరావాలని సూచించారు. ఈకార్యక్రమంలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య,



మర్సకట్ల రోషయ్య, సీఈవో బల్లు హన్మంతరావు, వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, రైతు సంఘం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, రైతులు వాంకుడోత్ కరణ్‌సింగ్, రాంకిషోర్ నాయక్, సోసైటీ సిబ్బంది దమ్మాలపాటి నాగేశ్వరరావు, ఉండం సాంబశివరావు, ముండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సర్వే చేయండి

● సాగుదారులతో పాటు సిపిఐ బృందం డిమాండ్

**బూర్గంపహాడ్, నవంబర్14(విజయం న్యూస్):** సారపాక పంచాయతీ పరిధిలో పోడు భూములు సర్వే చేస్తామని గత నెల రోజుల క్రితం నామమాత్రపు నోటీసులు ఇచ్చి ఆ నోటీస్ పైన ఏ అధికారి సంతకం కానీ ముద్ర లేకుండా, తేదీ సమయం కూడా లేకుండా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇంతవరకు ఎవరూ మా పొలాలు సర్వే చేయలేదని పోడు సాగుదారులు పేద గిరిజనులు లబోదిబోనని ఆందోళన చెందుతున్నారు. ఆ ఘోష విన్న సిపిఐ పార్టీ బృందం అక్కడకు వెళ్ళగా అక్కడ పత్తి చేలు సుమారు గత 30 సంవత్సరాల క్రితం వేసిన తాటి చెట్లు ఉన్నాయి, కానీ ఫారెస్ట్ వారు సర్వేచేయకపోగా పై అధికారులకు మాపై తిరగబడుతున్నారని తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ఫారెస్ట్ వారు నిర్లక్ష్యం వల్లనే ఇంతవరకు మా భూములు సర్వే చేయలేదని సాగుదారులు పేద గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న సిపిఐ బృందం వెంటనే పోడు భూములు సర్వే చేసి పోడుసాగుదారులకు హక్కు పత్రాలు



అందజేయలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ వారు నిర్లక్ష్యం వీడి వెంటనే సర్వే చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోడుసాగు దారులతరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరావు, సిపిఐ జిల్లా నాయకులు పేరాల శ్రీనివాసరావు, వి నాగేశ్వరావు, ఎండి సాజిద్, వాస్, బీమా తదితరులు పాల్గొన్నారు.

# వాటాకోసం పోరాటం

● చట్టాల పేరుతో రైతు ఉనికి ప్రశ్నార్ధం

● వ్యకాస జాతీయ ఉపాధ్యక్షులు సాయిబాబు

**కారేపల్లి నవంబర్14 (విజయం న్యూస్):** శ్రామికుల శ్రమ నుండి సంపద సృష్టించబడుతుందని ఆ సంపదలో వాటా కోసం శ్రామికులు పోరాటం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఎం. సాయిబాబు అన్నారు. సోమవారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో కార్మిక చట్టాలు, ఉపాధీ హామీపై సెమినార్ కే. నరేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సెమినార్‌లో సాయిబాబు మాట్లాడుతూ పెగురుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగటం లేదని, ఆదాయం, కొనుగోలు శక్తి మధ్య వ్యతాసమే పేదరికమన్నారు.



నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని వాటిని సృష్టించే రైతు, కార్మికుల వేతనాలు దిగజారి పోవటం విచాకరమన్నారు. 140 కోట్ల దేశ జనాభాలో 60 కోట్ల మందికి పౌష్టికాహారం అందటం లేదని, 50 శాతం మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని, పసిపిల్లలు ప్రాణాలు పోతున్నాయని వీటికి పాలకులు సిగ్గుపడాలన్నారు. కరోనా విపత్తు దేశంలో భయానక పరిస్థితిని సృష్టించిందని ఆహార నిల్వలు ఉన్నా కనీస తిండికి కూడా కేంద్రం ప్రభుత్వం విత్తు జార్చలేదన్నారు. పేదలు పనులు లేక పస్తులుంటుంటే పెట్టుబడిదారుల ఆదాయాల రెట్టింపు అయ్యాయి. ఒకే దేశం ఒకే పన్ను అంటూ తీసుకవచ్చి జీఎస్‌టీ ని తినే తిండి మీద కూడా విధిస్తుందన్నారు. పెట్రోల్, డీజిల్ పై మాత్రం జీఎస్‌టీ విధించటం లేదన్నారు. పెట్రోలియం ఉత్పత్తులపై విధిస్తే ధరలు తగ్గి ముఖం పట్టే అవకాశం ఉందన్నారు. ఉత్పత్తిదారులు



తాము ఉత్పత్తి చేసిన వస్తువుకు ధర నిర్ణయించే హక్కు ఉంటుందని, రైతు పండిరచిన పంటకు మాత్రమే కనీస మద్దతు ధర కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. 2014లో ఎంఎస్ స్వామినాధన్ కమీషన్ సిపార్సులు అమలు చేస్తామంటూ మ్యానిపెస్టోలో పెట్టిన బీజేపీ దానిని విస్మరించి నూతన వ్యవసాయ చట్టాల పేరుతో రైతు ఉనికిని ప్రశ్నార్ధం చేయటానికి ప్రయత్నించిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలపై వీరోచిత పోరాటంతో మోడి వెనుకకు తగ్గారన్నారు. పెట్టుబడిదారుల అనుకూలంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్ధానం 4 లెబర్ కోడ్‌లను తీసుకవచ్చిందన్నారు. 4 లెబర్ కోడ్లను కార్మికులకు ఉరితాళ్లుగా మారాయన్నారు. కనీసవేతన హక్కును బిక్షగా మార్చిన ఘనత మోడికే దక్కిందని ఎద్దేవా చేశారు. మోడీ దేశభక్తి అంటే ప్రభుత్వ రంగ సంస్ధలను నిలువునా అమ్మకాని పెట్టటమేగా ఉందని విమర్శించారు. 32 మంది బలిదానాలు, వామపక్షాలు పోరాటాల ఫలితంగా 25 వేల ఎకరాల్లో నిర్మించిన విశాఖ ఉక్కు పరిశ్రమ రూ. 3 లక్షల కోట్లకు పెరిగిందని దానిని కేవలం రూ. 4 వేల కోట్లకు దక్షిణకొరియా కంపెనీకి అమ్మిందన్నారు. ఉపాధీ హామీ పధకాన్ని పట్ట ప్రాంతాలకు విస్తరించాలని కనీసం 200 రోజులు ఉపాధీ పని కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కుల కోసం కార్మికులు, కర్షకులు ఐక్య పోరాటాలతోనే పాలకుల తీరు మారుతుందన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, సర్పంచ్ బానోత్ బన్సీలాల్, ఎంపీటీసీ వడ్డె అజయ్‌బాబు, సీఐటీయు నాయకులు గుంపెనపల్లి నర్సింహరావు, శనక రాంబాబు, తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, దారావత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల భవిష్యత్తు కోసం కృషి చేయాలి

- ఎంపీపీ మాలోత్ శకుంతల

**కారేపల్లి నవంబర్14 (విజయం న్యూస్):** సింగరేణి మండలంలో పలు పాఠశాలల్లో సోమవారం పండిత నెహ్రూ జయంతి సందర్భంగా



బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వెంకటియ తండాలోని ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల పాల్గొని పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని గుర్తించిన మహనీయుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నేటి బాలబాలికలే రేపటి దేశ దశ దిశ నిర్ణయతలని అన్నారు. ఆయనకు పిల్లలంటే అమితమైన ప్రేమ అన్నారు. ధనిక, పేద అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని నెహ్రూ ఆకాంక్షించారన్నారు. అందుకోసమే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు వివరించారు. అదేవిధంగా మండల కేంద్రమైన కారేపల్లి లో గల మోడల్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎండి అక్బర్ కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక అధికారిని జై ఝాన్సీ సౌజన్య పోలంపల్లి హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కళాశాల యాజమాన్యం వారు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్ రావు, మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న, సొసైటీ వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, ఎంపిటిసి పెద్దబోయిన ఉమశంకర్, భూక్యసోనిజామలా నాయక్, సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ మర్స కట్ల రోశయ్య, దేగల ఉపేందర్, సర్పంచ్ మాలోత్ కిషోర్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, బిసి సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు తిప్పరపు నాగేంద్ర బాబు, గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్, వాంకుడోత్ కరణ్ సింగ్, జరపుల ధోనీ, అంగోత్ మత్రు యువజన నాయకులు చీకుర్తి రవీందర్, రాంకిషోర్ నాయక్, ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గ యువత చూపు రేగాకాంతరావు వైపు

- మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని
- వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే రేగా కాంతరావు నీ అత్యధిక మెజారిటీ తో గెలిపించుకు%శీ%దాం
- మార్కెట్ కమిటీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ
- మండల అభివృద్ధిలో యువత ముఖ్యభూమిక పోషించాలి.
- బూర్గంపహాడ్ మండలం యూత్ ఇంచార్జ్ హర్ష నాయుడు.



**బూర్గంపహాడ్, నవంబర్ 14(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలలోనీ ముసలి మడుగులో జరిగిన సమావేశంలలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువకుల కీలకపాత్ర పోషించాలని,నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమని యువత మొత్తం రేగా కాంతారావు అడుగులు అడుగు వేసి ముందుకు సాగాలని యువతకు మండల అధ్యక్షుడు గొనెల నాని సూచించారు. భూర్గంపహడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పోడియంముత్యాలమ్మ ,మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, ముఖ్య అతిథిగా,టీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని అద్యక్షతన ముసలి మడుగులో జరిగిన గ్రామ యూత్ కమిటి సమావేశంలో పినపాక నియోజక యూత్ సభ్యులూ మండల యూత్ అబ్జర్వర్ ఇంచార్జ్ హర్ష నాయుడు పాల్గోన్నారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్ రోజుల్లో రాజకీయాల్లో యువకులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పినపాక నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని అందరికి తెలిసేలా గ్రామాల్లో యువత భాధ్యత తీసు కోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలనన్నారు. ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులను కలుపుకొని రాజకీయాలు చేయాలన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమన్నారు.అనంతరం గోనెల నాని మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మన మండలంలో పినపాక నియోజకవర్గంలోనే యూత్ రోల్ మోడల్గా నిలవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ముసలి మడుగు గ్రామ యూత్ కమిటి నీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా గొల్ల నవీన్ను, జనరల్ సెక్రటరీ గా పాయం రాజు, ఉపాధ్యక్షులు చర్ప సత్యనారయణ, వాజీద్ అబ్దుల్లా, జాయింట్ సెక్రటరీ లుగా పొరన్ల తిరపతి స్వామీ, రెంటాల సాగర్ లను గ్రామ యువత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సమావేశంలో బూర్గంపహాడ్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, యూత్ మండల అధ్యక్షులు గోనెల నాని, ప్రధాన కార్యదర్శి యడమ కంటి సుధాకరరెడ్డి , ఉపాధ్యక్షులు కుందూరు భగవాన్ రెడ్డి, జై చంద్ర, అంతోటి నాగ రాజు మండల యూత్ ప్రచార కార్యదర్శి తోకల సతీష్, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ లక్ష్మీ చైతన్య రెడ్డి, స్థానిక సర్పంచ్ కురసం వేంకట రమణ , సీనియర్ నాయకులు పోడియం నరేందర్ , గ్రామ కమిటీ అధ్యక్షులు తన్నీరు బాల రాజు మండల యూత్ నాయకులు , కోట రమేష్ ,మందా ప్రసాద్, సుధాకర్, సతీష్, ప్రసాద్, స్థానిక యువత భుక్యా మోను, ఉసిల్ల నరేష్,గండమల్ల చిన్న మల్లయ్య,రెంటాల సాగర్, సంజూ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కురుమ వన సమారాధన విజయవంతం

- మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం :** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 13న ఖమ్మం చెరుకూరి గార్డెన్స్ లో జరిగిన యాదవ, కురుమ వనభోజనం మహెూత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కురుమ యాదవ కుటుంబాలకు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు. సోమవారం పండితాపురంలో జరిగిన పాత్రికేయులు సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులెదురైనా, బెదిరించి, మభ్యపెట్టినప్పటికీ, యాదవ స్ఫూర్తితో విచ్చేసిన ప్రతి యాదవ కురుమ కుటుంబానికి మల్లి బాబు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలలో పదవులు, అధికారం శాశ్వతం కాదని, విలువలు ముఖ్యమని, కులానికి సహాయం చేయకపోయినా పర్వాలేదు కానీ కులాన్ని చులకన చేయవద్దని హితవు పలికారు. ఇదే స్ఫూర్తితో ప్రతి యాదవ కుటుంబానికి 100 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ అండతో ప్రతి ఒక్కరూ యాదవ జాతికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలని ముఖ్యంగా కారేపల్లి, కామేపల్లి మండలాల నుండి అధికంగా పాల్గొన్న యాదవ బంధువులకు, సర్పంచులు ఎంపీటీసీలకు ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ నా ప్రాణం పోయేంతవరకు యాదవులకు సేవ చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం నాయకులు చింతల పెద్ద వెంకయ్య, అరిపిన్ని అశోక్, చింతల వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ యాదవ యువజన అధ్యక్షులు మేకల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**(ఖమ్మం-విజయం న్యూస్):** భారతదేశం యొక్క మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని నగరంలోని "స్మార్ట్ కిడ్జ్" పాఠశాల యందు ఘనంగా నిర్వహించారు. వివిధ వేషధారణలతో దేశానికి సేవ చేసిన నాయకుల వస్త్రధారణతో వచ్చిన విద్యార్థులు పలువురుని ఆకర్షించారు. అదేవిధంగా దేశభక్తిని చాటే పాటలకు నృత్యాలు చేస్తూ బాలల దినోత్సవంలో చిన్నారులు కేరింతల నడుమ పండగ వాతావరణాన్ని తీసుకొచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో బాలలదే కీలకమైన పాత్ర అని విద్యార్థి దశ నుండే దేశానికి సేవ చేసే నాయకత్వాన్ని అలమరుచుకోవాలని, దేశం పై మమకారం అభిమానం చిన్ననాటి నుండే పొందాలని ఆయన అన్నారు. బాలల భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేయాల్సిన అవసరం ఉందని, వారి జీవితాల్లో వెలుగులు నింపే విధంగా సమాజంలో మార్పులు రావాలని, జ్ఞానం,విద్య నేర్చుకోవడం ద్వారానే దేశాభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల కార్యక్రమాలలో అదేవిధంగా నృత్యాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ మరియు పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులే గురువులుగా..!

- పాఠశాలల్లో బాలల దినోత్సవం, పాఠాలు బోధించిన చిన్నారులు
- బహుమతులు అందజేసిన ఎస్వో ఝాన్సీ

**కారేపల్లి నవంబర్14 (విజయం న్యూస్):** కారేపల్లి మండలంలో వివిధ విద్యాలయాల్లో స్వయంపాలన దినోత్సవాన్ని సోమవారం సందడి జరిపారు. బాలల దినోత్సవం పురష్కరించుకోని కారేపల్లిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, ప్రాథమికోన్నత పాఠశాల పాటిమీదిగుంపు, ప్రాథమిక పాఠశాల పోలంపల్లిలలో స్వయం పాలన దినోత్సవాన్ని జరిపారు. చిన్నారులు చీరలు ధరించి తమ గురువులను అనుకరిస్తూ సందడి చేశారు. తరగతి గదిలో బెరుకు లేకుండా బోధనచేసి అబ్బుర పర్చారు. మోడల్ స్కూల్లో జాతీయ నేతల వేషాధారణతో అలరించారు. దేశభక్తి గీతాలకు నృత్యాలతో ఆలోచింపజేశారు. ఈసందర్భంగా ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతులను అందజేశారు.



ఈకార్యక్రమాలలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సర్పంచ్ గుగులోత్ సక్రు, ఉపసర్పంచ్ మూతి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ జీ.జాన్సీసౌజన్య, హెచ్ఎంలు అజ్మీర వీరు, ఎస్ఎంసీ చైర్మన్ ఆదెర్ల రామారావు, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం సందర్భంగా శాంతి స్కూల్లో ఆటల పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేత

**బూర్గంపహాడ్, నవంబర్ 14(విజయం న్యూస్):** చాచా నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని శాంతి విద్యా నికేతన్ పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గోడపర్తి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు.ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకుముందు ఉదయం చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.విద్యార్థులకు ఎంతో



ఇష్టమైన నెహ్రూ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పరాంకుశం సునీత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.